# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం **తెలంగాణ ప్రాంతీయం**

19 సెప్టెంబర్ 2024




## మెరుగైన విద్య అందించాలి

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలే - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహాముత్తారం, సెప్టెంబర్ 18(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని, అలాంటి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యాబోధనతో పాటు మంచి రుచికరమైన బోజనం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పాఠశాలల్లోని వంట గది, వండిన వంటకాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కళాశాలలో 302 మంది విద్యార్థులు ఉండగా 272 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ తెలుపగా గైర్హాజరు చాలా మంది ఉన్నారని ఏదేని ఆరోగ్య సమస్యలున్నాయా అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి నుంచి విద్యార్థులు వస్తుంటారని బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల తరచూ గైర్హాజరు అవుతున్నారని, బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని చాలా రోజులు నుండి పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఈవోతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలే...**

మహాముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. క్యాజువాలైటి, డ్రగ్ స్టోర్, వాక్సిన్లు భద్రపరచు గది, ఫ్రిజ్, రక్త పరీక్షలు నిర్వహించు గదిని, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. డెంగీ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలాంటి వ్యాధులతో బాధపడే వారు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని డెంగీ కేసులు నమోదు అయ్యాయని వైద్యులను అడుగగా ఒకటి వచ్చినట్లు తెలిపారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్థులతో మాట్లాడి సమస్యలు, వైద్య సేవలపై ఆరా తీశారు. వైరల్ జ్వరాలతో వైద్య సేవలకు వస్తున్న వారి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలను మన అతిథులుగా భావించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని తెలిపారు. పాము, కుక్క కాటు తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సందీప్, ప్రిన్సిపాల్ అహ్మద్ షరీఫ్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియచేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 నినాదం న్యూస్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామ పంచాయతీ ఓటరు జాభితాలో అబ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పన, నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని గ్రామపంచాయతీ ఓటరు జాబితా ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలో 240 గ్రామపంచాయతీలున్నాయని వాటి పరిధిలో 2044 వార్డులు ఉన్నట్లు తెలిపారు. 240 గ్రామ. పంచాయతిల పరిధిలో పురుషులు142217 మంది, మహిళలు 148432 మంది, ఇతరులు 14 మంది మొత్తం 290663 మంది గ్రామ పంచాయతీ ఓటరులున్నట్లు తెలిపారు. ఎన్నికల సంగం షెడ్యూల్ ప్రకారం జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామని, 19.09. 2024న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పార్టీల ప్రతినిధులు మండల, గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి తమ ఓటు ఉన్నదో లేదో పరిశీలన చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఓటు లేదని, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిందని, ఒక వార్డు నుంచి మరొక వార్డుకు మారిందని, ఓటరు జాబితాలో తప్పులు న్నాయని ఆందోళన పడకుండా ముందుగానే తమ ఓటును పరిశీలించుకుని అభ్యంతరాలుంటే తెలియచేయాలని ఆయన తెలిపారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటరు జాబితాలపై అభ్యంతరాలు స్వీకరిస్తామని అట్టి అభ్యంతరాలపై జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఎంపీఓలు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 26న తుది నివేదిక సమర్పిస్తారని అన్నారు. సెప్టెంబర్ 28వ తేదీన ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని, తరువాత ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. మండల, గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలు ఇట్టి ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు మంథని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి, భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓకు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేదరులకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలి

**- మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ**

**- జిల్లాలో ఘనంగా ప్రపంచ వెదరు బొంగుల దినోత్సవ వేడుకలు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 నినాదం న్యూస్**

మేదరి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మేదరి కులస్థులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీలు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవ వేడుకలను, మేదరి కులస్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేదరి కులస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లాకేంద్రంలో వెదురు కంకకు టెంకాయలు కొట్టి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మేదరులు ఐక్యతతో ఉండి హక్కుల సాధనకు పాటుపడాలని అన్నారు. అందుకుగాను అన్ని మండలాల నాయకత్వం సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈప్రాంతంలో వెదురు కులవృత్తిపై ఆధారపడి జీవించే వారు చాలా మంది ఉన్నారని, వారి జీవితాలు దుర్భర స్థితిలో ఉన్నాయని తెలిపారు. వారిని ప్రభుత్వం గుర్తించి చేయూతనివ్వాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ లో వెదురు డిపోలని ఏర్పాటు చేసి మేదరి కులస్థులను ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్క మేదరి కుటుంబానికి వృత్తిపరంగా అటవీశాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను అందజేయాలని కోరారు. అంతకముందు జిల్లా లీగల్ అడ్వాయిజర్ రేపాల సంతోష్ కుమార్ సౌండ్ మైక్ బాక్సును జిల్లా మేదరి సంఘంకు బహుకరించారు. ఈసందర్భంగా జిల్లా మేదరి సంఘం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈకార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పాడి రాజయ్య , జిల్లా ముఖ్య సలహాదారులు కూచనపల్లి రాజయ్య , జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, జిల్లా లీగల్ అడ్వాయిజార్ రేపాల సంతోష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి శేర్ల రమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపాల వేణుగోపాల్, చింత రాజు, మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ , జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలివేరు శ్రీధర్ , కాటారం మండల ప్రధాన కార్యదర్శి మధిర రమేష్, కోశాధికారి రేపాల రాజేశ్వర్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి మస్న సంపత్, కోశాధికారి పట్నూరి శేఖర్ బాబు, మలహార్ రావు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రేపాల రమేష్, రేపాల రాజశేఖర్, రేపాల సారయ్య, గణపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద ప్రసాద్, కూచనపల్లి శ్రీధర్, నాయకులు, మేదరి కులస్థులు ఏకుల రాజయ్య, ధీకొండ కర్ణసాగర్, మధిర వెంకటేశ్వర్లు, కొంటు లింగయ్య, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఐజేయు అనుబంధ కమిటీ సభ్యులుగా కరీంనగర్‌కు చెందిన జర్నలిస్టులు

**కరీంనగర్, సెప్టెంబర్ 18(నినాదం న్యూస్ )**



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యుజే, ఐజేయు రాష్ట్ర అనుబంధ కమిటీ లను ప్రకటించగా జర్నలిస్టు రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులుగా బి జయసింహారావు, ఎన్ మహేంద్ర చారి, సోషల్ అండ్ డిజిటల్ మీడియా క్యాంపెయిన్ కమిటీ సభ్యులుగా ఒంటెల కృష్ణ, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యునిగా ఈద మధుకర్, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ కమిటీ సభ్యునిగా చిగురుమామిడి మండలాకి చెందిన మారుతి ప్రకాష్ నియామకం అయ్యారు. హైదరాబాదులోని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కె విరహత్ అలీ ప్రతిపాదించగా,రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యర్శి కే రామ నారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు కరీంనగర్ జిల్లా కన్వినర్ నగునూరి శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.

## లక్కీడ్రా లో లడ్డును కైవసం చేసుకున్న నర్ల సురేష్



**అల్వాల్, సెప్టెంబర్ 18 (నినాదం న్యూస్):**
మచ్చ బొల్లారంలో కృష్ణానగర్ వినాయక మండపం దగ్గర 50 రూపాయలు టికెట్ చొప్పున లక్కీ డ్రా నిర్వహించారు. సురేష్ సేవా సమితి అధ్యక్షుడు సురేష్ టికెట్ తీసుకున్నాడు. నర్ల సురేష్ మాట్లాడుతూ ఈ లక్కీ డ్రాలో నా పేరు ఉన్న టికెట్ రావటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గణనాథుని కృప వల్ల నాకు లడ్డును దక్కడం సంతోషంతో ఉన్నదన్న నమ్మి ఐక్యమత్యంతో, భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగి ధర్మం వైపు నడిచే ఆలోచనలు వస్తాయి తద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిల్లుతారు. ఈ ఆధ్యాత్మికత కార్యక్రమంలో పాల్గొన్నవారు. శశిధర్, శ్రీకర్, యశ్వంత్, ప్రశాంత్, యోగేష్, మహేష్,, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## భాగ్యనగర ఉత్సవ కమిటీ ప్రముఖులకు సత్కారం




**అల్వాల్, సెప్టెంబర్ 18( నినాదం న్యూస్):**
భాగ్యనగర్ ఉత్సవ కమిటీ అల్వాల్ శాఖ వారిచే పార్టీలకు అతిథిగా కార్మికులకు సత్కరించి మెమొంటో అందజేశారు. మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యులు ఈటల రాజేందర్ ను ఘనంగా సత్కరించి మెమెంటొను ప్రధానం చేసిన నిర్వాహకులు. మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఘనంగా సత్కరించే మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, తూప్రాన్ లక్ష్మణ్, కార్తీక్ గౌడ్, పరంకుశ మాధవ్, మాణిక రెడ్డి, మహిపాల్ రెడ్డి, గోపి, మాచర్ల శ్రీనివాస్, రాజిరెడ్డి అజయ్ రెడ్డి,, శేఖర్, సంతోష్ గౌడ్, కుమార్, అనిల్ రాజ్, వినయ్, మోయి సుజాత, కర్ణ శ్రీ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ జడ్పీ సీఈఓ మండల పర్యటన

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ వంగర గ్రామాలలో గురువారం రోజు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విద్యాలత స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని పారిశుద్ధ్యం తదితర పనులను పరిశీలించారు. ముల్కనూర్ గ్రామంలోని బాలికల పాఠశాలలో పారిశుద్ధ్యం, కిచెన్ షెడ్ మొదలగునవి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా స్టీల్ వస్తువులను వాడకంలోకి తీసుకువచ్చేలా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన స్టీల్ బ్యాంకు ను ప్రారంభించారు. తర్వాత మండలంలోని వంగర గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలోని తోట పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, వంగర కార్యదర్శి గుడిగందుల మధు, ఏపీవో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 18 (నినాదం న్యూస్)**
గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిపిఓ యాదయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని , వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ప్రచురించిన ఓటర్ల జాబితాని గత పార్లమెంట్ ఎన్నికల ఓటర్ల జాబితా అయిన తేదీ. 08.02.2024 నాటి జాబితాని తీసుకొని వార్డుల వారిగా చేయటం జరిగింది. ఇట్టి ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నాను తేది. 14.09.2024 నుండి 21.09.2024 వరకు అభ్యంతరాలని తెలపలని చెప్పడం జరిగింది. 21.09.2024 తరువాత ఎటువంటి అభ్యంతరాలని స్వీకరించబోమని తెలిపినారు. మండల స్థాయి లో కూడా తేదీ. 19.09.2024 రోజున రాజకీయ పార్టీ లతో సమావేశం నిర్వహిస్తాము అని తెలిపారు. గ్రామ పంచాయతీల నందు తుది ఓటర్ల జాబితాని తేదీ. 28.09.2024 రోజున ప్రచురణ చేస్తారు అని తెలిపినారు. ఈ సమావేశంలో వివిధ పొలిటికల్ పార్టీ నిధులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమావేశం

**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు అఖిలపక్ష పార్టీ నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి అన్ని పార్టీల అధ్యక్షులు కార్యదర్శులు హాజరై పంచాయతీ ఎన్నికల ఓటర్ల ముసాయిదా నిమిత్తం చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## కొత్త బైల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

**- ప్రగతి సంఘం సీనియర్ సభ్యుడు మీస మహేష్**

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని కోపరేటివ్ సొసైటీ 68 వ మహాసభ ఈనెల 27న జరగనుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ల ఎన్నికల ప్రచారం కొరకు 14 రోజులు సమయం ఉండగా కొత్త ప్రతిపాదనలో 9 రోజులకు తగ్గించేందుకు తీసుకువచ్చిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సొసైటీ సీనియర్ సభ్యుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన మీస మహేష్ విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సంఘ సభ్యులు డిమాండ్ చేస్తున్న ఏ గ్రామానికి చెందిన డైరెక్టర్ ను ఆ గ్రామ సభ్యులు ఎన్నుకునే పద్ధతిని తీసుకువస్తే సభ్యులకు ఎప్పటికప్పుడు పరపతి సంఘం యొక్క సమాచారం చేరుతుందని ఆ దిశగా పాలకవర్గం ఆలోచన చేయాలని దీనిపై మహాసభలో ఏకవాక్య తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మరకత శ్రీలక్ష్మి గణపతికి పూజలు



**అల్వాల్, సెప్టెంబర్ 18 (నినాదం న్యూస్)**
కనాజిగూడ డైరీ ఫామ్ రోడ్‌లో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం బుధవారం స్వామివారికి సుప్రభాత సేవ, 32 ఔషధీకృత ద్రవ్యాధులతో విశేష అభిషేకం, లక్ష్మీ గణపతి మహాలక్ష్మి, మూల మంత్ర హవనం, మృత్యుంజయ చండీ హెూమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ఘనంగా నిర్వహించి నందుకు భక్తుల సహాయం ఎంతో సంతృప్తి ఇచ్చినది అని పాత్రికేయ మిత్రులకు కూడా కృతజ్ఞతలు తెలియపరిచారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, జంట నగరాలలో నిత్య అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఏకైక ఆలయం శ్రీ మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం, కానాజీ గూడ మిలటరీ డైరీ ఫార్మ్ రోడ్ అని తెలియపరిచారు. అందుకు ఆలయ అన్న దాన ట్రస్టుకు చెక్కు రూపంలో గీత ప్రియా, వెంకటరావులు 1,35, 999 రూపాయలు అక్షరాల (ఒక లక్ష 35 వేల 999 )అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు ఆరంజ్యోతి, భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలి

### -అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్ నినాదం**
ఓటర్ల జాబితా సవరణకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా పకడ్బందీగా చేస్తున్నామన్నారు. అధికారులు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తున్నారనీ, వారికి రాజకీయ నాయకులు కూడా సహకరించాలన్నారు. ఓటరు జాబితాలో పేరు,అడ్రస్, వార్డు వంటి తదితర అంశాలు సరిచేసుకునే అవకాశం ఉందని, ఈప్రక్రియ ఎన్నికల నాటికి ముందస్తుగానే జాబితా సిద్ధం చేయబోతున్నామని అన్నారు. అనంతరం ఇంటింటి సర్వేలో బిఎల్ ఓలతో కలిసి అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అనిత పాల్గొన్నారు. ఈ సమావేశంలో నందారం ప్రశాంత్,కృష్ణంరాజు, రమేష్ బాబు, ఇందనూర్ బషీర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

